



బిఆర్ఎస్ టికెట్ వచ్చిన సందర్భంగా హైదరాబాద్‌లో సిఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి పువ్వాడ

మంత్రి పువ్వాడను కలిసిన వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎంఎల్ఏ మదన్‌లాల్





# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 26 | ఆగష్టు | 2023 | పేజీలు : 11


## నమ్ముకున్న కార్యకర్తల కోసం

# బరిలో ఉంటా..



స్పష్టం చేసిన తుమ్మల
ఘనంగా స్వాగతం పలికిన అనుచరులు
నాయకన్‌గూడెం నుండి ఖమ్మం వరకు భారీ ర్యాలీ

2 లో



# రాష్ట్రంలో బిజెపిదే గెలుపు

- కె.సి.ఆర్ ను ఎదుర్కొనే శక్తి, దమ్ము, ధైర్యం కేవలం బిజెపికే ఉంది
- 27 న ఖమ్మంలో హోంమంత్రి అమిత్ షా బహిరంగ సభ
- బి.జె.పి లోకి భారీగా చేరికలు వుండే అవకాశం
- లక్ష మంది తో భారీ బహిరంగ సభ
- విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**ఖమ్మం, ఆగష్టు 25(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో బి.జె.పి గెలవడం ఖాయమని,ప్రజలు బి.ఆర్.ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగు చెందారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఓ హోటల్ లో బిజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షత న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు భద్రాచలం నుండి పరిగి, వికారాబాద్ వరకు అన్ని జిల్లాల్లో ఈ దఫా బి.జె.పి కే ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా సుఖ సంతోషాల తో ఉందన్నారు. ఈ నెల27 న ఖమ్మం నగరంలోని ఎస్.ఆర్.అండ్ బి.ఎన్. ఆర్ కళాశాల 2లో..

# వేగంగా మారుతున్న జిల్లా రాజకీయాలు

- కాంగ్రెస్ గూటికి తుమ్మల.....?
- కాంగ్రెస్ కి కలసి వచ్చే కాలం అంటున్న నాయకులు
- గ్రూప్ రాజకీయాలు ఉంటే పతనమే : ఓటర్లు

**భద్రాచలం, ఆగస్టు 25( మనం న్యూస్):** రాజకీయం రసవత్తరం సాగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేగంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. నిన్న పొంగులేటి చేరికతో బలపడ్డ కాంగ్రెస్‌లో మాజీ మంత్రి తుమ్మల చేరితే ఇంకా ప్రభావం ఉంటుందని రాజకీయ విశ్లేష కులు అభిప్రాయపడుతున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉంది. ఈ విషయం అన్ని పార్టీలు ఒప్పుకొని తీరుతాయి. అయితే రెండు నెలల క్రితం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్



అధినాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వటంతో ఉమ్మడి జిల్లాలో మరింత బలపడింది. త్వరలో రాజకీయ ఉద్దండుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, కార్యకర్తలకు నేనున్న అనే భరోస ఇచ్చే రాజకీయ దురంధరుడు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కూడా కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయితే ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ముందే విజయం సాధించినట్లేనని ప్రజలు భావిస్తున్నారు. తుమ్మల నాగేశ్వరావు కి రాజకీయ అనుభవంతో పాటు అభివృద్ధి ప్రదాత అనే పేరు కూడా ఉమ్మడి రాష్ట్రంలో కలిగి ఉన్నారు. అలాంటి తుమ్మల నాగేశ్వరావు గతంలో బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయి కొన్ని నెలలు మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కొన్ని అనుకోని రాజకీయ సమీకరణాలు వలన,గత ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.తర్వాత కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తుమ్మల నాగేశ్వరాకి ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తుంది.ఈ పరిణామాలను తుమ్మల అనుచరులు జీర్ణించుకోలేని పరిస్థితి. తుమ్మల ఆదేశాల కోసం వేచి చూస్తున్న అనుచరులకు, ఈ నెల 21 న బిఆర్ఎస్ 2024 లో అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించింది. అందులో తుమ్మల 2లో..

# కోరట్లగూడెం సిపిఐ(ఎం) శాఖా కార్యదర్శిగా గురజాల ఏకగ్రీవ ఎన్నిక



**నేలకొండపల్లి, ఆగష్టు 25(మనం న్యూస్) :** మండలంలోని కోరట్లగూడెం సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా గురజాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పార్టీ గ్రామ శాఖ సమావేశం మండల నాయకులు దేగల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన వారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేకమంది లబ్ధిదారులు అర్హత ఉన్న రేషన్ కార్డు లేకపోవడంతో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోలేదన్నారు. పాలేరు పాత కాలువకు అరకొరగా సాగునీటిని సరఫరా చేస్తుండడంతో ఆయకట్టు చివరి ప్రాంతాలైన కోరట్లగూడెం, బోదులబండ, మంగ్రాజుపల్లి, చెన్నారం తదితర గ్రామాలలో రైతులు సాగుచేసిన చెరుకు, వరి, ఇతర పంటలు నిలువునా ఎండిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలేరు పాతకాలువ 200 క్యూసెక్కుల సాగునీటిని నిరంతరాయంగా స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గాదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్, మంకెనపల్లి క్రాంతి కిరణ్, దేగల హరిప్రసాద్, సిరికొండ వెంకట్రావమ్మ, చల్లగుండ రమేష్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా మారుతున్న జిల్లా రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

నాగేశ్వరావు కి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ ఒక్క స్థానం కూడా కేటాయించలేదు. దీంతో తుమ్మల లో అసంతృప్తి, నాయకులు, కార్యకర్తలు రగిలిన అసంతృప్తి జ్వాలలు ,ఇంతటి రాజకీయం అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరావుకి టికెట్ కేటాయించకపోవడంతో అభిమానులు పార్టీ మారాలని తుమ్మల నాగేశ్వరావు పై ఒత్తిడి చేస్తున్నారు. ఇటీవల మాజీ బిఆర్ఎస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ టికెట్ కేటాయించకుండా ఇబ్బందులకు గురి చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 2 నెలల క్రితం కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన తర్వాత పార్టీకి మరింత బలం చేకూరింది. మొదటినుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓట్ బ్యాంక్ కలిగి ఉండటం,తుమ్మల నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు,రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం ఎంతో కొంత ఉంటుంది. కాంగ్రెస్ బలంతో పాటు తుమ్మల చేరికతో కాంగ్రెస్ పార్టీకి అధికారం కలసి వచ్చే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రూప్ రాజకీయాలు ఉంటే పతనమే అంటున్న ఓటర్లు.....**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయం శరవేగంగా మారుతున్న దశలో నిన్న పొంగులేటి నేడు తుమ్మల చేరికలతో కాంగ్రెస్ మరింత జవసత్వాలు పెరిగాయని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక మహా సముద్రం. అందులో గ్రూప్ రాజకీయాలకు పెట్టింది పేరు అనే పేరు మొదటి నుంచి అభిప్రాయం నెలకొని ఉంది. కలసి వచ్చే కాలంలో గ్రూప్ రాజకీయాలు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ పతనమే అని ఓటర్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ లో ముందు నుంచి ఉంటున్న రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు ఇటీవల జాయిన్ అయినా పొంగులేటి , త్వరలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యే తుమ్మల అనుచరులను కూడా కలుపుకొని పోవాలని ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# రాష్ట్రంలో బిజెపిదే గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

మైదానంలోసాయంత్రం 3 గంటల కు జరిగే కేంద్ర మంత్రి అమిత్ షాబహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఖమ్మం జిల్లా లో రైతులకు బేడీ లు వేసి జైలుకు పంపిన చరిత్ర బి.ఆర్.ఎస్.కు చెందు తుంది. పోడు రైతుల సమస్యలు పరిష్కరించలేదు. ఖమ్మం జిల్లా చైతన్య వంత మైనది, మార్పులకు నాంది పలుకనున్న జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు కుంట భూమి వున్నా ఆరువేల రూపాయలు ఇచ్చి ఆదుకున్న ది బి.జె.పి అని పేర్కొన్నారు.తెలంగాణా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దిక్సూచి ఇచ్చే సభగా ఈ సభ వుండబోతుందని పేర్కొన్నారు. రైతులకు ఫసల్ భీమా యోజనా పథకం ను అమలు చేస్తున్న ప్రభుత్వం బి.జె.పి అని స్పష్టం చేశారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ దేశ గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం బి.జె.పి అని తెలిపారు. పేదల కన్నీళ్లకు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.తెలంగాణ ప్రజానీకం మద్యం, మనీ కి వ్యతిరేకంగా బి.జె.పి కి పట్టం కట్టడానికి సిద్ధం గా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర సహ ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు గరిక పాటి మోహన్ రావు,రాష్ట్ర నాయకులు బంగారు శృతి,బి.జె.పి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండ పల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి విజయ రామారావు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సురేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీ గరికపాటి మోహన్ రావు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గల సత్యనారాయణ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మంకీ రాష్ట్ర కన్వీనర్ విద్యాసాగర్ ఉప్పల శారద జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, రుద్ర ప్రదీప్ నున్న రవికుమార్ సమ్మె ఉదయ్ ప్రతాప్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు













# నమ్ముకున్న కార్యకర్తల కోసం బరిలో ఉంటా

## స్పష్టం చేసిన తుమ్మల

**ఖమ్మం, ఆగష్టు 25(మనం న్యూస్) :** జిల్లా ప్రజల కోసం తాను పోటీ చేసి తీరతానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. గోదావరి జలాలతో మీ పాదాలు కడిగేదాకా రాజకీయాల్లో ఉంటానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ టికెట్ కేటాయింపు అనంతరం తొలిసారిగా శుక్రవారం ఖమ్మం వచ్చిన తుమ్మలకు అనుచరులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు గ్రామమైన నాయక న్‌గూడెం నుండి సుమారు 2 వేల కార్లతో ఖమ్మం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాముడి ఆశీస్సులు తో పది నియోజకవర్గం లో అందరు చిరు నవ్వు తో బతకాలని 40 సంవత్సరాలు పాటు అందరి సౌకర్యాలు కోసం జీవితాన్ని త్యాగం చేశా. మొన్న ఎన్నికల సమయంలోనే జిల్లాతో రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవాలనుకున్నా. రాజకీయాలకు స్వస్తి చెబుతానని సీఎంకు కూడా చెప్పాను. కానీ, మీ ఆందోళన, అభిమానం చూశాక మనసు మార్చుకున్నానని అన్నారు. నాగలి దున్నుకునే వాడిని ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిని చేశారు. మూడు ప్రభుత్వాలలో నాకు అవకాశం ఇచ్చారు. నాకు కష్టం వచ్చిన ప్పుడు నన్ను కాపాడారు. గోదావరి జలాలు తో మీ పాదాలు కడిగేంత వరకు ఎంఎల్ఏ గా ఉంటా. నా చేతులు తో పాలేరు , వైరా, బేతుపల్లి లో గోదావరి జలాలు నింపిన తర్వాత మీకు దూరమవుతానని భావోద్వేగంగా పలికారు. నాకు పాలిటిక్స్ అవసరం లేదు. నాకు పదవి అధిపత్యం కోసం కాదు. నన్ను తప్పించానని కొందరు శునకానందం పొందుతున్నారు. ఎవరినీ నిందించను. నా శిరస్సు నరుక్కుంటా తప్పా.. నా కోసం ఎవరూ తలవంచొద్దు. ఎక్కడా తలవంచేది లేదు. అందుకే మీ కోసమే ఎన్నికల్లో నిలబడుతున్నా. మీ కీర్తి కోసం ఆత్మాభిమానం కోసం నిలబడుతా. నన్ను మీ గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తారనే మీ ముందుకు వస్తున్నా. అసలైన పనులు పూర్తి చేసి .. మీతో శెభాష్ అనిపించుకుంటా అనిపేర్కొన్నారు.


విలేకర్లు కావలెను

కావాల్సిన మండలాలు

ఖమ్మం జిల్లా : తల్లాడ, వేంసూరు, పెనుబల్లి, కొణిజర్ల, చింతకాని, రఘునాథపాలెం,కామేపల్లి, ఖమ్మం టౌన్,గాంధీచౌక్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, కూసుమంచి రూరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : కొత్తగూడెం ఆర్మీ, కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం సింగరేణి, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, పాల్వంచ, పాల్వంచ రూరల్, ములకలపల్లి, అశ్వాపురం, చండ్రుగొండ, అశ్వారావుపేట రూరల్,టేకులపల్లి, గుండాల, దుమ్ముగూడెం, భద్రాచలంటౌన్, ఇల్లందు రూరల్, మణుగూరు రూరల్

మహబూబాబాద్ జిల్లా : నర్సింహులపేట, కొత్తగూడ, గంగారం, సిరోలు, ఇనగుర్తి

రెండు తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న మనం దిన పత్రిక ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల్లో పని చేసేందుకు విలేకర్లు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది

వివరాలకు సంప్రదించండి:

నామా పురుషోత్తం
బ్యూరో చీఫ్, మనం దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా
9866645218

ఎస్.శివమూర్తి
భద్రాద్రికొత్తగూడెం స్టాఫర్
సెల్: 89195 19355

టి.రాము
మహబూబాబాద్ స్టాఫర్
సెల్: 9959057105


# ఎక్కడ నుండి పోటీ చేస్తారన్నది క్లారిటీ ఇవ్వని తుమ్మల

ఈ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని ప్రకటించిన తుమ్మల ఎక్కడ నుండి బరిలో ఉంటారనేది క్లారిటీ ఇవ్వలేదు. అదేవిధంగా ఏ పార్టీ నుండి పోటీ చేస్తారనేది చెప్పలేదు. తుమ్మలకు ఘనస్వాగతం పలికేందుకు భారీగా తరలివచ్చిన అనుచరులు మాత్రం కాంగ్రెస్‌లో చేరాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. ర్యాలీలో అక్కడక్కడ కాంగ్రెస్ జెండాలు కూడా కనిపించాయి.

# దివ్యాంగుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్

## పెనుబల్లి మండలంలో 1002 మందికి పెన్షన్ ప్రొసిడింగ్ పంపిణీ
## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 25 ( మనం న్యూస్ )** :తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని వికలాంగులకు, దివ్యంగులకి రూ.4016 నెలవారీ పింఛను అందజేసి దివ్యంగుల జీవితాల్లో విశ్వాసాన్ని నింపిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్లు పెనుబల్లి మండల కేంద్రం సప్తగిరి ఫంక్షన్ హాల్ యందు ప్రభుత్వ అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేసారు. సంక్షేమ రంగానికి పునాది వేసినది స్వర్గీయ ఎన్టీఆర్ అని తన బాటలోనే పయనించిన స్వర్గీయ వైయస్సార్ కూడా సంక్షేమ రంగానికి పెద్దపేట వేశారని వారి ఆలోచనలకు అనుగుణంగా కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసి తెలంగాణను దేశానికే దిక్సూచిగా మలిచారని అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తూ పరిపాలన కొనసాగిస్తున్న కెసిఆర్ కి, పార్టీ అభ్యర్థులుగా వారికి నిండు దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.

**డ్రోన్ వ్యవసాయంలో రైతులకు మేలు: ఎమ్మెల్యే సండ్ర**

పెనుబల్లి మండలం కొండ్రుపాడు గ్రామంలో స్వయం సహాయక మహిళా శక్తి సంఘం గ్రూప్ సభ్యులు కొనుగోలు చేసిన అగ్రికల్చర్ డ్రోన్ ను కోండ్రుపాడు వ్యవసాయ క్షేత్రంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ...సత్తుపల్లి పరిసర ప్రాంతం ఎక్కువగా వరి రైతులు ఉండటం వలన పెనుబల్లి మండలం కోండ్రుపాడు గ్రామంలో జిల్లాలోనే మొట్టమొదటి దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలులో మహిళలు కలిసి కష్టపడి పని చేయడం వలన కొనుగోలు కేంద్రాలు సక్సెస్



అవ్వడం రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ ప్రాంతం వరి వ్యవసాయం ఎక్కువగా ఉండటం వలన రైతులకు ఉపయోగపడే విధంగా డ్వాక్రా సంఘం సభ్యులు డ్రోన్ ను సబ్సిడీపై కొనుగోలు చేసినారని, డ్రోన్ ను రైతులకు కిరాయికి ఇవ్వడం వలన ఆ సంఘం ఆర్థికంగా బలపడుతుందని తెలియజేశారు. ఈ డ్వాక్రా మహిళా సంఘం వారు చేసే కార్యక్రమాలు ఇతర సంఘాల ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలోని వివిధ హోదాలో ఉన్న ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ‘సాయిస్ఫూర్తి’లలో కొత్త ఓటర్ నమోదు పై అవగాహనా సదస్సు




**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 25 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ అన్ని బ్రాంచీలు, డిప్లొమా, యంబిఎ విద్యార్థినీ, విద్యార్థులకు జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్ ), కళాశాల యాజమాన్యం వారి సంయుక్తాద్వార్యంలో ఆన్లైన్లో క్రొత్త ఓటర్లుగా నమోదు చేసుకొనుటకు అవగాహన సదస్సును అస్సాం ఎమ్మెల్యే రామకృష్ణ గోష్ యోగా గురువు, ఎకనామిక్స్ ప్రొఫెసర్ ఎమ్మెల్యే ప్రవాస్ లో భాగంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కు కలిగి వుండాలని, ప్రతి ఓటు అమూల్య మైనదిగా వుండాలని, అందుకే క్రొత్త గా, ఓటర్ గా నమోదు చేసుకోవాలని అన్నారు. క్రొత్త ఓటరుగా నమోదు చేసుకొనుటకు భారతీయ పౌరుడై వుండాలి .18 సంవత్సరాలు నిండి ఉండాలి.18సంవత్సరాలు నిండినట్లు ధ్రువీకరణ పత్రం,పాస్ పోర్ట్ సైజు ఫోటో,ఆధార్ కార్డు సమర్పించాలి. నమోదు అయినా తరువాత భారత ప్రభుత్వం ఓటర్ కార్డును జారీ చేస్తుంది. దీనిని ఓటర్ గుర్తింపు కార్డుగా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవచ్చును. దీనిని ఐడెంటిటీ కార్డు అని కూడా అంటారు. దీనిని ఎలెక్షన్ జరిగేటప్పుడు, ఐడెంటిటీ డాక్యుమెంట్ గాను ఉపయోగించుకోవచ్చునని చెప్పారు. వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడి స్థానిక పరిస్థితులు, దేశ, సామాజిక అంశాలు విద్యార్థుల లక్ష్యాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి , కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డియన్ వి.కృష్ణారెడ్డి , ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్ నల్లంటి వెంకటేశ్వర రావు, జాతీయ సేవా పథకం( ఎన్ ఎస్ ఎస్ )ప్రోగ్రాం ఆఫీసర్ బలుసుపాటి సీతారాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్ , కళాశాల అన్నీ ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, కళాశాల సైన్స్ హ్యుమానిటీస్(ఎస్ అండ్ హెచ్)ఫ్యాకల్టీ మెంబర్స్ సత్తుపల్లి బాద్యులు కూసంపూడి రవీంద్ర , నంబూరి రామలింగేశ్వర రావు మొదలగువారు పాల్గొన్నారు .

## గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ



**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (మనం న్యూస్) :** మండల పరిధిలోనితిరుమలయపాలెం గ్రామపంచాయతీలో అర్హులైన 18 మందీ కుటుంబలకు గొల్ల కురుమ కులస్తులకు ఎంపిపి బోడ మంగీలాల్ నాయక్ గోర్రేలనూ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీపీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కులస్తుల వారికీ ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 75% సబ్సిడీ ఇస్తు గొర్రెలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండాబాల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుగ్గిల అంబేద్కర్, స్థానిక వేటర్నీ హాస్పిటల్ డాక్టర్ అనూష పాల్గొన్నారు.

## బి ఎస్ 6 గ్లామర్ ఎఫ్ ఐ న్యూ మోడల్ బైక్ లాంచింగ్



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 25 ( మనం న్యూస్ )** : దుర్గా మోటార్స్, వి.యం. బంజర్ నందు హీరో బి ఎస్ 6 గ్లామర్ ఎఫ్ ఐ న్యూ మోడల్ బైకును వంగావయత్యాలబంజర్ ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పెనుబల్లి మండల బిఆర్ఎస్ యూత్ వింగ్ వంగా నిరంజన్ గౌడ్, సోషల్ మీడియా మరకల చంటి, ఆచంటి పుల్లారావు, మల్లెం శ్రీనివాసరావు,షోరూం సిబ్బంది బాబు గౌడ్, నరసింహారావు, ఇబ్రహీం, చారి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం నుంచి గ్లామర్ ఎఫ్ ఐ వాహనాలు దుర్గా మోటార్స్ నందు అందుబాటులో కలవని షోరూం అధినేత పెసర చైతన్య రెడ్డి తెలియచేశారు.

## మేడేపల్లి పాఠశాలలో మంచినీళ్ళ బోర్ ఏర్పాటు

**ఏన్కూరు, ఆగస్టు 25(మనం న్యూస్):** మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బిఈఎస్, ఎస్ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు షేక్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో మంచినీటి బోరును శుక్రవారం ఏర్పాటుచేసి విద్యార్థుల దాహార్తిని తీర్చారు. గత కొన్ని ఏళ్లుగా పాఠశాలలో మంచినీటి సమస్య వేధిస్తుండగా, సమస్యను పరిష్కరించాలని పలువురు ప్రజా ప్రతినిధులను కోరిన ఫలితం లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛంద సేవా సంస్థను సంప్రదించగా అనుకున్నదే తడువుగా మంచినీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు, విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం గంగారత్నం, ఉప సర్పంచ్ దుర్గి, ఎస్ఎంసి చైర్మన్ సామ్రాజ్యం, పాఠశాల హెచ్ఎం ఎస్ కే అబ్దుల్ మజీద్, ఉపాధ్యాయులు హతిరాం, సాయికుమార్, గ్రామస్తులు శివ, ప్రసాద్, రాంబాయి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మధిర కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న కోటా రాంబాబు



**మధిర,ఆగస్ట్25(మనం న్యూస్):** మధిర కె.వి.ఆర్ హాస్పిటల్ డాక్టర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు మధిర నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో అనుచరులతో కలిసి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. కాగా కోటా రాంబాబు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కో-కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

## మధిర సిమ్మర్స్ అసోసియేషన్ సంబరాలు



**మధిర, ఆగస్ట్25(మనం న్యూస్):** చంద్రుడిపై విక్రమ్ లాండర్ విజయవంతంగా ల్యాండింగ్ సందర్భంగా శుక్రవారం నాడు మధిర పట్టణ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సిరెడ్డి కేకును కట్ చేసి ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విశ్వ శాస్త్రవేత్తలు మునుముందు చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వరలక్ష్మీవ్రతం



**మధిర, ఆగష్టు 25(మనం న్యూస్) :** శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం మధిర నందు వరలక్ష్మీ వ్రతంలో భాగంగా కుంకుమ పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా మనసంస్కృతి-సాంప్రదాయం




**మధిర, ఆగస్ట్ 25(మనం న్యూస్):** శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో శ్రావణ శుక్రవారం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో, స్కూల్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బి. అంజన బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో విలువలు కొరవడుతున్న తరుణంలో విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాల గురించి విద్యార్థి దశలోనే తెలియజేయాలని, భరతజాతి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు, తదుపరి విద్యార్థులకు మనసంస్కృతి-సంప్రదాయం పై వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. .ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు చెందు, వెంకటనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మధిర మండలంలో గడపగడపకు కాంగ్రెస్



**మధిర,ఆగస్ట్25(మనం న్యూస్):** మధిర మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మండలం నాగవరప్పాడు గ్రామంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజుఆధ్వర్యంలో బూత్ కమిటీ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో దారా బాలరాజు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,త్వరలో దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 500 రూపాయలకు వంటగ్యాస్, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తామని తెలిపారు, నిరుద్యోగులకు 5000 నిరుద్యోగ భృతి కల్పిస్తామని తెలిపారు. అలాగే వృద్ధులకు 4000 రూపాయలు పింఛన్ అందిస్తామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బూత్ కమిటీ ఏజెంట్లు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కని అఖండ మెజారిటీతో గెలిపించడానికి తమ వంతు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బూత్ కమిటీల ఇన్చార్జ్ బండారు నరసింహారావు ,మండల సేవ దళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్, మచ్చు నరసింహారావు, మోరు బోయిన కిషోర్, తోకా శీను, కోట అచ్చయ్య, పుట్ట జయరాజు, మోదుగు గోపాలరావు, తోక సుబ్బారావు మొదలవారు పాల్గొన్నారు.

## మధిర మండలంలో జెడ్పీ చైర్మన్ లింగాల పర్యటన



**మధిర, ఆగస్ట్ 25(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముమ్మరంగా పర్యటించారు. ముందుగా మండల బిఆర్ఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాలలో గల ప్రజా సమస్యలను రాజకీయ పరిస్థితులను గురించి సంబంధిత గ్రామ శాఖ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొత్తపల్లి ఏలియా అనారోగ్యంతో మృతి



**సత్తుపల్లి, ఆగష్టు 25(మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణం మండలం లో పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ చెందిన కొత్తపల్లి ఏలియా 78 సం' ఖమ్మంలో కాకతీయ హస్పటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 12 గంటలకు మృతి చెందాడు. శనివారం మండల పరిధిలోని ప్రకాష్ నగర కాలనీలో ఆయన స్వగృహం నందు అంత్యక్రియలో నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వృతుడికి భార్య కుమార్తె .కుమారు. ఉన్నారు ఈ సందర్భంగా పలు పార్టీల కు చెందిన ముఖ్య నాయకులు పలువురు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతులు తెలియజేశారు....

# చర్మం వలచి చెప్పులు కుట్టించిన వారి రుణం తీర్చుకోలేను

**- నన్ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**
**- బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్**
**- సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటా**
**- భేషజాలు మరిచి ఐక్యంగా పనిచేద్దాం**





**ఏన్కూరు, ఆగస్టు 25(మనం న్యూస్) :** తన చర్మం వలచి చెప్పులు కుట్టించిన తన అనుచరుల రుణం తీర్చుకోలేనని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అన్నారు. 2018 ఎన్నికల్లో ఓడిపోయిన తనను నమ్ముకొని తనతో ప్రయాణం చేస్తూ ఇంతవరకు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారిగా శుక్రవారం ఆయన వైరా నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామ సమీపంలోని విజయ కళాశాల వద్ద మదన్ లాల్ కు ఘన స్వాగతం పలికారు. తనికెళ్ల గ్రామం నుంచి వైరాలోని మధిర క్రాస్ రోడ్ వరకు 300 కార్లు, 500 బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రచార రథంపై నిల్చొని మదన్ లాల్ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం మధిర క్రాస్ రోడ్ లో వైరా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మదన్ లాల్ మాట్లాడారు. గతంలో ఉన్న బేషజాలను మరిచి అందరం కలిసి ఐక్యంగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వైరా నుంచి మరోసారి అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటానని, వైరా నుంచి పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యే రాములు నాయక్ పెద్దవాడిగా ముందుండి నడిపించాలని ఆకాంక్షించారు. రాములు నాయక్ సహాయ, సహకారంతోనే ఎన్నికల్లో ముందుకు సాగుతానని, నియోజకవర్గంలోని ప్రతి ఓటరుకు జవాబుదారిగా ఉండి పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ 24 గంటలు వారి కష్ట, సుఖాల్లో పాలుపంచుకుంటానని చెప్పారు. రోజులో 24 గంటలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయన్నారు. గతంలో ఉన్న భేషధాలను మరిచిపోయి అందరం ఐక్యమత్యంగా ఉందామని పిలుపునిచ్చారు. తన వల్ల గతంలో ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే మన్నించమని కోరారు. అభివృద్ధి చేసి వైరా నియోజకవర్గ రుణం తీర్చుకునేందుకు వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను నియోజకవర్గం ప్రజలు కడుపులో పెట్టుకొని దీవించాలన్నారు. శనివారం నుంచి నియోజకవర్గంలో ప్రతి గడపకు వస్తానని చెప్పారు. త్వరలో నియోజకవర్గంలో ఐదు మండలాల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు రాములు నాయక్ తో కలిసి సభను ఏర్పాటు చేస్తామని వివరించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వైరా నియోజకవర్గంలో ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ గెలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమానికి సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తున్నా.. గడిచిన రెండు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఇక్కడ గెలవలేకపోయిందన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేసి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి తన గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధిర క్రాస్ రోడ్ లో వైరా నేలను ముద్దాడి భావోద్వేగానికి గురయ్యారు. మదన్ లాల్ రాకతో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నా జీవితం ప్రజాసేవకే అంకితం

**పాలేరు ప్రజలు దీవిస్తే ఎమ్మెల్యేని అవుతా....**
**మద్దినేని బేబీ స్వర్ణకుమారి**



**తిరుమలాయపాలెం, ఆగస్టు 26 (మనం న్యూస్) :** ఎంతో ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని ప్రజలకు సేవ చేయాలనే ధృఢ సంకల్పంతో ఎంపీడీవో ఉద్యోగాన్ని వదులుకొని 1999లో రాజకీయంలోకి ప్రవేశించి ప్రజాసేవ చేసేందుకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎంతో రుణపడి ఉంటాను అని మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అభ్యర్థిత్వాన్ని పత్రాలు హైదరాబాదులోని గాంధీభవన్లో సంబంధిత నాయకులకు అందజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సామాజిక వర్గాన్ని కి అన్యాయం చేస్తుందని కుల వృత్తుల పేరుతో ప్రజల మధ్య స్నేహభావాన్ని బంధుత్వాలను దూరం చేస్తుందని ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పేదలకు కావలసినవారు డిగ్రీ పీజీ చేసిన వారు కూడా కులతల పేరుతో ప్రోత్సహించి వారిని గ్రామాలకే పరిమితం చేస్తున్నారని ఆమె అన్నారు విద్యార్థులు ఎంతోమంది ఉన్నత సభ్యులు చదివి తెలంగాణ రాష్ట్రంలో కరువు పనులకు కాయకష్టం చేసుకుని జీవిస్తున్నారని దీని అంతటి కారణం కేసీఆర్ ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడ్డా వెంటనే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో నూతల నాగేశ్వరరావు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మిషన్ భగీరథ గుంతలు

## ఆదమరిస్తే ప్రాణానికి ప్రమాదమేనంటున్న ప్రజలు

## మూడు నెలలు దాటిన పట్టించుకోని అధికారులు

**కల్లూరు, ఆగస్టు 25 (మనం న్యూస్):** మిషన్ భగీరథ పైపులైను లీక్ కావడంతో మూడు నెలల క్రితం మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామపంచాయతీలో మర్లపాడు క్రాస్ రోడ్డు దగ్గర మిషన్ భగీరథ అధికారులు జెసిబి తో భారీ గుంతలు తీసి లీకేజ్ పనులు పూర్తి చేయకుండానే అసంపూర్తిగా వదిలేయడంతో ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న ఘటన చోటు చేసుకుంది. గత 20 సంవత్సరాల క్రితం వేసిన పైపులైను అంచనా లేకుండా ఇష్టానుసారంగా జెసిబి తో తవ్వి పనిచేశారని,కానీ తవ్విన గొయ్యిని పూడ్చకుండా వదిలేయడంతో సుమారు 10 అడుగుల లోతు గొయ్యి ఏర్పడిందని అన్నారు. గుంతలు తీశారు కానీ పూడ్చడం మరిచారని వందల సంఖ్యలో నిరంతరం తెలగారం, మర్లపాడు ప్రజలు ప్రయాణిస్తుంటారని రాత్రి వేళలో కొత్తవారు గానీ, వివిధ కారణాల వల్ల ఆదమరిచి ప్రయాణిస్తే గుంతలో పడి ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. పైపులైను లీకేజ్ కావడంతో మురికి నీరు పైప్ లైన్ లోకి వెళ్లి ఆ నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యపాలయ్యే అవకాశం ఉందని అన్నారు. గొయ్యి తీసి ఉంచడం వల్ల రోడ్డు ప్రక్కన ఉన్న కల్వర్టు ఇప్పటికే సగం దెబ్బతిన్నదని ఉన్న మట్టి కోతకు గురై మరింత ప్రమాదకరంగా అవుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి స్పందన లేదని అదే విధంగా చిన్నకోరుకొండి, మర్లపాడు, తెలగారం గ్రామ పంచాయతీలోని సర్పంచ్ ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే పనులు పూర్తి చేపిస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు మిషన్ భగీరథ గుంతలో గుప్పెడు మట్టి కూడా పొయ్యలేదని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు జరగలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన సమయంలో మరమ్మతులు పూర్తి చేసి గుంతలను పూడ్చాలని కోరారు.ఇదే విషయం పై మిషన్ భగీరథ ఏ ఈ నితిన్ ను వివరణ కోరగా ఆ లీకేజ్ మరమ్మత్తుల పనులను చేయించే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు ఆలస్యం అయ్యాయని సాధ్యమైనంతవరకు రెండు రోజుల్లో మరమ్మత్తుల పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా చేస్తామని తెలిపారు. మూడు నెలలుగా పట్టించుకోని అధికారులు రెండు రోజులలో ఎలా పూర్తి చేస్తారని, ప్రజలకు న్యాయం జరుగుతుందా? లేదని అధికారులపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రమాదాలు జరగకముందే ప్రాణనష్టం జరగకముందే ఉన్నత అధికారులు స్పందించి సకాలంలో మరమ్మత్తులు పూర్తిచేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.





# వాగులు దాటిన వైద్యం...

## చిరుమల్ల, పొలకమ్మతోగు, రాయనాపేట గ్రామలలో వైద్య శిబిరం..

**కరకగూడెం ఆగస్టు (25 మనం న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డా.మధు ఆధ్వర్యంలో చిరుమల్ల, పొలకమ్మతోగు, రాయనాపేట గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల చిరుమళ్ల యందు హెల్త్ క్యాంపు నిర్వహించనైనది. కరకగూడెం నుండి చిరుమల్ల వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి కోతకు గురి కావడంతో వైద్య సిబ్బంది మందులు రక్తపరీక్ష కిట్లు నెత్తి మీద మోస్తూ పెద్ద వాగు దాటారు. వైద్య శిబిరం నందు 63 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. ఆరుగురు పిల్లలకి రక్త నమూనాలు సేకరించి, రక్త పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ ఫలితం వచ్చినది. అట్టి వారికి మందులు అందజేయడం జరిగింది. అలాగే పాఠశాల యందు పిల్లల భోజనశాల వెళ్లి పరిశీలించారు. చిరుమల్ల గ్రామంలో కొన్ని ఇండ్ల లను స్థానిక సర్పంచ్ పాయం నరసింహారావు తో కలిసి యాంటీ లార్వల్ ఆపరేషన్ చేయించడం జరిగింది ప్రజలకు స్కూల్ పిల్లల కు,వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు పరిశుభ్రత పై పఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిరుమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం నరసింహారావు, ఏఎన్ఎం పద్మ , హాస్టల్ వార్డెన్ సంపత్ , హెల్త్ అసిస్టెంట్స్, ఆశాలు పాల్గొన్నారు.





# ఓటరు జాబితాలో ఓటును పరిశీలన చేసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 25 (మనం ప్రతినిధి) :** ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ నెల 26వ తేదీ శనివారం, 27వ తేదీ ఆదివారం జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పరిశీలనకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రతి ఓటరు తప్పని సరిగా తన పేరును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు కానీ మార్పులు చేర్పులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి నిర్దేశిత ఫారాలలో దరఖాస్తు చేయాలని చెప్పారు. సలహాలు, సూచనలు కొరకు బుతుస్థాయి అధికారుల ను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ పరిశీలన కార్యక్రమంలో బాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 1నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా శ్రావణ మాస పుజలు

**కారేపల్లి, ఆగస్టు 25 (మనం న్యూస్):** శ్రావణమాసం సందర్భంగా కారేపల్లి గ్రామంలో కొలువైన పెద్దమ్మ తల్లి ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ పూజారి మల్లికార్జున శర్మ ఉదయం నుండి అమ్మవారికి పాలు, పంచామృతాలు, పసుపు కుంకుమ, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని పలు రకాల నోట్లతో అలంకరించారు. భక్తులు 108 నిమ్మకాలతో అమ్మవారికి నిమ్మకాయల దండ సమర్పించారు. కాగా కారేపల్లి కి చెందిన చిన్ని శ్రీనివాసరావు, లక్ష్మీ కుమారి, పేర్ని వెంకటేశ్వర్లు, నాగమణి దంపతులు చీర, ఒడిబియ్యం సమర్పించి అమ్మవారి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలోని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, జంట నాగేంద్రుడు, ఆంజనేయస్వామి, నవగ్రహ, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండేపూడి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కంచి రమేష్, ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మేడపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా జడ్జి

**ఏన్కూరు, ఆగస్టు 25(మనం న్యూస్):** కొత్త మేడేపల్లి గ్రామాన్ని ఖమ్మం జిల్లా సివిల్ జడ్జి కె.ఆశారాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను జడ్జి అడిగి తెలుసుకున్నారు. వారి స్థితిగతులను పరిశీలించారు. అటవీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జడ్జికు అందజేశారు. అనంతరం దుగ్గి కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసిస్తున్న అటవీ గిరిజనులకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని, వీరికి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఓటర్ ఐడిలు ఉన్నాయని, పైచదువులకు వెళ్లాలంటే కుల ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని, కానీ వీరికి ఏ ప్రభుత్వ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కుల దృవీకరణ పత్రాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా విద్య, వైద్యం, విద్యుత్తు, మంచినీటి వంటి సౌకర్యాలను కల్పించాలని వేడుకున్నారు. వీరి జీవన విధానం చాలా దుర్భరంగా ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. దీనిపై జిల్లా జడ్జి స్పందిస్తూ.. సాధ్యమైనంత వరకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగవత్ శీను, ఏర్పుల రాములు, గంగరాజు, గంగ రమేష్, ఆయుధ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మదన్ లాల్ కు స్వాగతం పలికేందుకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**ఏన్కూరు, ఆగస్టు 25(మనం న్యూస్):** వైరా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ను అధిష్టానం ప్రకటించిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వస్తున్న మదన్ లాల్ కు స్వాగతం పలికేందుకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జడ్పీటీసీ బాదావత్ బుజ్జి ఆధ్వర్యంలో భారీ కార్ల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బుజ్జి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కు టికెట్ ప్రకటించడం పట్ల సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ లు నామా వెంకయ్య, వేముల రమేష్ బాబు, యంద్రాతి మోహన్ రావు, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పొన్నం హరికృష్ణ, పూర్ణకంటి నాగరాజు, ఏరువ నవీన్, అజ్మీరా రైలు, పిల్లలమరి రాంబాబు, శంకర్, పఠాన్ జలాల్ ఖాన్, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ

**– పింఛన్ల పంపిణీలో దేశంలోనే అగ్రగామి తెలంగాణ – ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**మణుగూరు, ఆగస్టు 25 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని కిన్నెర కళ్యాణమండపం నందు పినపాక నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పెంచి ఇస్తున్న పింఛన్ ప్రొసీడింగ్ కాఫీల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మొత్తం 3287 దివ్యాంగులకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేయడం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆళ్లపల్లి 160, అశ్వాపురం 721, బూర్గంపాడు 786, గుండాల 215, కరకగూడెం 238, మణుగూరు మండలం 380, మణుగూరు మున్సిపాలిటీ 376, పినపాక 411, మండలాలకు సంబంధించి మొత్తం 3287 లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అతి తక్కువ సమయంలోనే ఎవరి ఊహించని



రీతిలో అన్ని రంగాల చూపు రేఖలు మార్చుకొని అభివృద్ధిలో ముందున్నామని అందుకే సంక్షేమ పథకాలు అంచనంచెలుగా పెంచుకుంటూ ఆర్థికంగా ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్నదని ఆయన అన్నారు, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంద అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా దివ్యాంగులకు రూ.4016 అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతిపక్షాలు నివ్వెరపోయేలా ఉన్నాయని అన్నారు కలలో కూడా ఊహించని అభివృద్ధిని సీఎం కేసీఆర్ చేసి చూపిస్తున్నారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు.నిరుపేదల కోసం ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న దేశంలో తెలంగాణ రాష్ట్ర మాత్రమేనని స్పష్టం చేశారు, దివ్యాంగులకు పెన్షన్ తో పాటు అవసరమైన పరికరాలను సైతం ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందిస్తుంది అన్నారు.

# పినపాక కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న కోర్సా ఆనంద్

**పినపాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**



**మణుగూరు, ఆగస్టు 25 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో కార్యకర్తల, నాయకుల సమిష్టి కృషితో పాటు, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆశీస్సులతో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి ఆశీస్సులతో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం సాధిస్తామని, కాంగ్రెస్ యూత్ నాయకులు కోర్సా ఆనంద్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గాంధీభవన్ కు చేరుకొని పిసిసీ కార్యవర్గ ప్రతినిధులకు దరఖాస్తూ అందజేశారు. రాబోవు 2023 సార్వత్రిక ఎన్నికలలో పినపాకలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని పిసిసిని అభ్యర్థించారు. తన అప్లికేషన్ ను, బయోడేటాను గాంధీభవన్ లో అందజేశారు. మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశం మేరకు, పినపాక నియోజకవర్గంలో పోటీ చేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి యువజన విభాగానికి పెద్ద పీట వేస్తున్నారనీ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ పార్టీనే అంటి పెట్టుకున్న తనపై నమ్మకం ఉంచి యువజన కాంగ్రెస్ పార్టీ విభాగం నుంచి తనకు టికెట్ కేటాయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అశ్వారావు పేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కట్రం నరసింహ రావు, పినపాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధిని గోవర్ధన్, చెంచల రాము , మరియూ ఇల్లెందు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండలంలో ఒరిస్సా ఎమ్మెల్యే ముఖేష్ మహాలిగ్ పర్యటన

**సమన్యాయం జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలి : మండల అధ్యక్షులు శ్రీనివాస చారి**

**ఆళ్లపల్లి, ఆగష్టు 25 (మనం న్యూస్):** భారత జనతా పార్టీ బలోపేతం కొరకు నిర్వహిస్తున్న ప్రభాస్ యోజన 119 నియోజకవర్గాలలో నీ కార్యక్రమంలో భాగంగా భారతీయజనతా పార్టీ జాతీయ కమిటీ ఆదేశం మేరకు ప్రభాస్ యె జన కార్యక్రమలో పినపాక నియోజకవర్గంలో ఒడిస్సా రాష్ట్ర శాసన సభ్యులైన డాక్టర్. ముఖేష్ మహాలింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ చారి జిల్లా అధికార ప్రతినిది శ్రీరామ చేంద్రయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలనాయకుల పోలింగ్ బూతు కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతం చేయాలనీ సూచించారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బి. ఆర్. స్ పార్టీ ఇచ్చే నోట్లకి మద్యానికి ఓట్లను అమ్ముకోకుండా నరేంద్ర మోడీ నాయకత్వలో అందించే స్వచ్ఛమైన



పరిపాలనలోకి ప్రతి ఒక్కరు వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే మర్కోడు నుండి కరకగూడెం రహదారికి ఆర్ అండ్ బి రహదారి పునర్మాణం చేపడతామని అన్నారుఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఇంచార్జి పున్నం. బిక్షపతి, జిల్లాఉపాధ్యక్షులు. జాడి. దేవేంద్ర వరప్రసాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా. సీతారాంనాయక్ ,జిల్లా కార్యదర్శ దందులూరి రామరాజు, నియోజకవర్గం విస్తారక కొండి.ప్రభాకరరావు, తార ప్రసాద్, వెంకట్, వజ్రం, అబ్బు శ్రీను, బుచ్చయ్య, బాబురావు, లక్ష్మయ్య, జనార్ధన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

**మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 24 ( మనంప్రతినిధి):** గత మూడేళ్లు గా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో వున్న మైనారిటీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా శుక్రవారం నాడు ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ మూడేళ్ళ కాలంలో మొత్తం 461.05 కోట్లు బడ్జెట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పేద మైనారిటీ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. విద్యార్థులు తమ సర్టిఫికెట్లను కాలేజీ లో పొందేందుకు గాను, అప్పులు చేసి కాలేజీ యాజమాన్యాలకు నగదును చెల్లించి సర్టిఫికెట్లను పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గత మూడేళ్లుగా పెండింగ్ లో వున్న మొత్తం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 25 (మనం ప్రతినిధి) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగినట్లు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దుర్గా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎంఎల్ఏ వనమా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంఎల్ఏ వనమా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్, రామన్, పార్టీలో చేరిన కుటుంబాలు పాల్గొన్నారు.



# మైనార్టీలను మోసం చేస్తున్న బిఅర్ఎస్ ప్రభుత్వం...

**ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**కరకగూడెం ఆగస్టు 25 (మనం న్యూస్):** ముస్లింలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రుణాల పేరుతో ఎన్నికల ముందు మైనార్టీలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు..సీఎం కేసీఆర్ మాయ మాటలతో ముస్లిం మైనార్టీలను తొమ్మిదున్నారేళ్లుగా మోసం చేస్తు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయాల్లో ముస్లిం మైనార్టీలు కనబడరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ముస్లింలకు 12 % రిజర్వేషన్ కల్పిస్తామని రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నేటి వరకు నిలబెట్టుకోలేదన్నారు.గత తొమ్మిదిన్నారేళ్లుగా ప్రభుత్వం మైనారిటీలకు రుణాలు మంజూరు చేయలేదని, ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు నిద్రలేచిన ప్రభుత్వం మైనార్టీలకు లక్ష సహాయం అంటూ ముందుకు రావడం హాస్యస్పదంగా ఉందని,ఇది కేవలం ఎన్నికల స్టంట్ లో భాగమేనని అన్నారు. ఇద్గాలు,ఖబ్రస్తాన్ ప్రహరీ గోడలు,మస్జిద్ మరమ్మత్తులు కూడా చేయించ లేఖ పోయారని అన్నారు. మైనార్టీలకు సంబంధించి నిధులు వెంటనే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.



# పామాయిల్ గెలలు చోరీ

**దమ్మపేట, ఆగష్టు 25(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామానికి చెందిన ఆంగోతు నాగ ప్రసాద్ కి చెందిన తోటలో గత రాత్రి నరికి ఉన్న పామాయిల్ గెలలు చోరీకి గురయ్యాయి. సుమారు ఐదు టన్నుల గెలలు చోరీ గురైనట్టు ఆయన తెలియజేశారు. సుమారు 65000 వేల రూపాయల విలువచేసే గెలలు చోరీ కావడంతో పామాయిల్ రైతు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఇండియన్ గ్యాస్ కంపెనీ శివారు తోటలోని గెలలు చోరీకి గురైనట్లు తెలియజేశారు దీనిపై పామాయిల్ రైతులు జాగ్రత్త వహించాలని పలువురు రైతులు కోరుతున్నారు.



# సాంప్రదాయాలను మరువం – ఉద్యమంలో వెనుకడుగువేయం

**– కలెక్టరేట్ ధర్నా చౌకులో రెండో ఏఎన్ఎంలు సామూహిక వ్రతాలు**

**– పదో రోజు నిరసన శిబిరంలో వినూత్న నిరసన**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 25 (మనంప్రతినిధి) :** సాంప్రదాయాలను మరువబోము..తమ న్యాయమైన డిమాండ్ పరిస్కారం కోసం ప్రభుత్వం జరుగుతున్న పోరాటంలో వెనుకడుగు వేయబోమంటూ రెండో ఏఎన్ఎంలు శుక్రవారం వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. క్రమబద్దీకరణ డిమాండుపై రెండో ఏఎన్ఎంలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి ;పదో రోజుకు చేరుకుంది. శ్రావణ శుక్రవారం కావడంతో కలెక్టరేట్ ధర్నా చౌకులో నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్న రెండో ఏఎన్ఎంలు శిబిరంలోనే సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. సాంప్రదాయపద్ధతిలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాళ్లు మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీస భాధ్యతను విస్మరించి నిర్లక్షయంగా వ్యవహరిస్తుందని, తమ సహనాన్ని పరీక్షిస్తోందని అన్నారు. తాము కోరుకుంటున్న క్రమబద్దీకరణ డిమాండ్ గొంతెమ్మ కోర్కె కాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన క్రమబద్దీకరణ హామీని అమలుచేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వాలు ఎంత నిరంకుశంగా వ్యవహరించిన దాఖలాలు లేవని అన్నారు. సమ్మె నోటీసుపై చేర్చించి సమ్మెను నివారించాల్సిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా సమ్మెను విచ్చిన్నం చేసే చర్యలకు పూనుకుంటోందని విమర్శించారు. భరాస ప్రభుత్వానికి ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పట్టడం లేదని, కేవలం మరోసారి అధికారంలోకి ఎలా రావాలన్న పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. తమ డిమాండుపై స్పందించని పక్షములో ఉద్యమ వృదితిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి అనుబంద రెండో ఏఎన్ఎం యూనియన్ జిల్లా నాయకులు ఎండి.సజ్జుబేగం, బానోతు ప్రియాంక, కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి, పుష్ప, బాల నాగమ్మ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ నరేష్‌ను సన్మానించిన ఆదివాసీ సేన



**కరకగూడెం, ఆగస్టు 25 (మనం న్యూస్):** కరకగూడెం మండలం కూ బదిలీ పై విచ్చేసిన తహసీల్దార్ నరేష్ నూ ఆదివాసీ సేన అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువ తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా గృహలక్ష్మి పథకం నూ ప్రభుత్వము మంజూరు చేసే 3,00,000/- రూపాయల నూ ఆరు లక్షలకు పెంచాలని, గ్రామసభల బలోపేతం కొరకు, గిరిజనుల మనుగడ కొరకు చట్టాలనూ పటిష్టంగా అమలు చేయాలని, రైతుల సమస్యలనూ పరిష్కరించాలని, అదేవిధంగా జిల్లాలో మండలం నూ అగ్రగామిగా వుండేలా చర్యలు తీసుకోవాలని , అందుకు కొరకు అవసరమైన సహాయం నూ అందిస్తామని ఆదివాసీ సేన తరుపున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర కోశాధికారి కొమరం అనిల్, ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వజ్జా జ్యోతి బసు తో పాటు పోలెబోయిన వెంకటనారాయణ, చందా శ్యామ్, పోలేబోయిన రాజు , తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో గైర్హాజరవుతున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 25 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెంరాజు ఆదేశానుసారం 2023 సంవత్సరంలో జనవరి 1 నుండి జూలై 31వరకు 50 మస్టర్ కన్నా తక్కువ ఉన్న ఉద్యోగులకు ఈ నెల 28 (సోమవారం) న ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో ఉదయం 10 గంటలకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించబడుతుౌదని, ఈ కౌన్సిలింగ్ లో హాజరైన వారి గత సంవత్సరములలో చేసిన హాజరులను మరియు నాగాలకు సంబంధించిన విషయాలను గూర్చి విశ్లేషించడం, మరియు వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని తగిన సూచనలు చేయబడతాయని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం గైరుహాజరవుతున్న ప్రతి ఉద్యోగుల ఇంటింటికి వెళ్లి కౌన్సిలింగ్ కి హాజరు కావాలని పత్రాలు అందచేసారు.

## తుమ్మలకు మద్దతుగా తరలి వెళ్లిన ప్రజాప్రతినిధులు




**దమ్మపేట, ఆగస్టు 25(మనం న్యూస్) :** దమ్మపేట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తుమ్మల నాగేశ్వరరావుకు స్వాగతం పలికేందుకు నాయక న్గూడెం తరలి వెళ్లారు. తుమ్మల నాగేశ్వరరావు ఏ నిర్ణయం తీసుకుంటారోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గంలోని జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు తుమ్మలకు మద్దతుగా వెళ్లడంతో అధికార పార్టీకి నాయకులకు హై టెన్షన్ నెలకొంది దీనిపై పలువురు పలుచోట్ల చర్చించుకోవడం జరుగుతుంది దీనిపై మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎటువంటి తీసుకుంటారు ఈ ప్రభావం ఎవరి మీద పడుతుందో అనే ఆసక్తి చాలామందిలో నెలకొంది. ఏ పార్టీ నుండి పోటీ చేస్తారు తెలియాల్సి ఉంది.

## కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్‌కు ఊకంటి గోపాలరావు దరఖాస్తు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 25 (మనంప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు హైదరాబాదు లోని గాంధీభవన్లో కొత్తగూడెం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కొరకు శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, , లక్కినేని సురేందర్, ఆళ్ళ మురళి, తూము చౌదరి, ఆకునూరి కనకరాజు, నాగేంద్ర త్రివేది పాల్గొన్నారు.

## సిపిఎంలో 150 కుటుంబాలు చేరిక



**చర్ల, ఆగష్టు 15(మనం న్యూస్):** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం వెంట తాము సైతం నడుస్తామని కేశవాపురం పంచాయతీలోని కేశవాపురం గుంపెనగుడం గ్రామాలకు చెందిన 150 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య. రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు. నియోజకవర్గం కారం పుల్లయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అవిశ్రాంతంగా పోరాడుతుందని గుర్తు చేశారు . గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వరద ముంపు బాధితులైన కేశవాపురం గుంపెనగుడం తదితర గ్రామాల ప్రజలకు మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు మంచినీళ్ల వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమంలో తుర్రం ఆదినారాయణ, సోడి రవి, తుర్రం గాందమ్మ, తుర్రం రామారావు ,తుర్రంసరోజిని,సోడిఅమ్మాజి,నాయకత్వంలో కేశవాపురం నుంచి ఇర్ప రవి పాయం వెంకటేశ్వర్లు పాయం చిట్టిబాబు పాయం చంటి పాయను రమాదేవి పుచ్చకాయల శ్రీదేవి పుచ్చకాయల దుర్గ తదితరుల నాయకత్వంలో రెండు గ్రామాల నుంచి రవి 150 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు పామరు బాలాజీ దొడ్డి హరినాగ వర్మ శ్యామల వెంకటేశ్వర్లు తాళ్లూరి కృష్ణ కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## దుర్గంధంలో చిన్నారులు – పట్టించుకోని ఐసిడిఎస్ అధికారులు




**బూర్గంపహాడ్, ఆగస్టు 25 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఒ అంగన్వాడీ కేంద్రం చుట్టూ గడ్డి గాదం రాళ్లు రప్పలు వుండటం తో మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. చిన్నపిల్లలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉంటారు. విద్యాబుద్ధులకి పునాదులు ఇక్కడ వేస్తారు. ఈ చిన్నారులు ఎంతో ఆహ్లాదకరంగా సంతోషంగా శుభ్రంగా ఉండవలసిన ప్రాంతం చుట్టూ మురుగునీరు నిలిచి ఉంది. తద్వారా దోమలు ఈగలు చేరి చిన్నపిల్లలు అనారోగ్యానికి గురి అవుతున్నాకూడా స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. బూర్గంపహాడ్ సెంటర్ నెంబర్ 4 అంగన్వాడి కేంద్రం ఇళ్ల మధ్యలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉంది. ఈ చుట్టుపక్కల నుంచి వచ్చే మురుగునీరు ఇక్కడ చేరుతుంది. చిన్నారులు అంగన్వాడి కేంద్రానికి వెళ్లాలన్నా బయటికి రావాలన్నా మురుగునీటిలో నుంచి వెళ్లాలి రావాలి. ఇంతటి దారుణమైన పరిస్థితి అంగన్వాడీ కేంద్రం లో నెలకొన్నా పట్టించుకునే నాధుడు లేకపోవడం విశేషం. ఈ విషయాన్ని అంగన్వాడి ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరారు.

## కాలం వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### ఆపద వస్తే అండగా ఉంటా :సివిల్ విద్యార్థి పాయం సుధాకర్



**ఆళ్లపల్లి, ఆగస్టు 25 (మనం న్యూస్) :** ఆపద వచ్చిందంటే ఆ కుటుంబంలో నేను ఒకడిని అంటూ తనకు చేతనైన సహాయం అందించే వారిలో ఒకరు గుండాల మండలానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్. మండల కేంద్రానికి చెందిన కాలం వెంకన్న ఇటీవలే కాలంలో ప్రమాదవశాత్తు చెట్టు పడి మృతి చెంది పెద్దదిక్కు కోల్పోయిన ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద వస్తే అండగా ఉంటాం ప్రతి ఒక్కరూ ఆధైర్య పడకుండా దృఢ సంకల్పంతో ఉండాలని ఆపదలో ఉన్న కుటుంబానికి మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడు, అంబోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## హీరో గ్లామర్ –125 బైక్ ను ఆవిష్కరించిన జెడ్పిటిసి శ్రీలత




**బూర్గంపహాడ్, ఆగష్టు 25 (మనంన్యూస్)** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజార గ్రామం లో హనుమాన్ మోటార్స్ లో హీరో మోటో కార్ప్ ప్రవేశ పెట్టిన న్యూ గ్లామర్ –125 సిసి బైక్ ను బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరై నిర్వాహకులతో కలిసి బైకును ఆవిష్కరించారు. షోరూం నిర్వాహకులు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా హనుమాన్ మోటార్స్ యజమాని వేముల వేణు మాట్లాడుతూ 2020 కు ముందు తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రీతి పాత్రమైన గ్లామర్–125 ను ప్రజల కోరిక పై మళ్ళీ హీరో మోటో కార్ప్ లాంచ్ చేసింది అన్నారు. ఇందులో మల్టీపుల్ డిజిటల్ కాంసోల్ ,రియల్ టైమ్ మైలేజ్ ఇండికెటర్ , యుఎస్బి మొబైల్ ఛార్జింగ్ పోర్ట్ కలిగి ఉంది అని అన్నారు. ఈ విశిష్టతలు ప్రజలకు ఎంతో సౌకర్యం కలిగి ఉంటాయని చెప్పారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్యా దివ్య, గ్రామకమిటి కమిటీ అధ్యక్షులు కైపు కాగేందర్ రెడ్డి,మండల బిసి సేల్ అధ్యక్షులు చేతుల పెద్ద వీర్రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కైపు సుబ్బరామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదె నర్సిరెడ్డి, చిన్నప్ప రెడ్డి, కామిరెడ్డి సంజీవ రెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, జక్కిరెడ్డి మల్ల రెడ్డి,బర్ల జోషి, గ్రామ పెద్దలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నరేష్..



**కరకగూడెం, ఆగస్టు 25 (మనం న్యూస్):** కరకగూడెం మండలం నూతన తాసిల్దారుగా నరేష్ శుక్రవారం బాధ్యత స్వీకరించారు గతంలో చేసిన ఉషా శారద బదిలీపై వెళ్లగా వారి స్థానంలో పదోన్నతి పై నరేష్ కరకగూడెం తాసిల్దారుగా నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భూ సమస్యలు ఏదున్న నేరుగా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు చేయాలని ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు.

## హీరో గ్లామర్ బైక్ ని లాంచ్ చేసిన ఎస్ఐ



**దమ్మపేట, ఆగ ష్టు 25(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలోని శ్రీ సాయి వెంగమాంబ ఆటోమొబైల్స్ లోని హీరో గ్లామర్ బైకును దమ్మపేట ఎస్సై రవికుమార్ లాంచ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ సాయి వెంగమాంబ ఆటోమొబైల్స్ అధినేత మోహన్ మాట్లాడుతూ హీరో గ్లామర్ బైక్ పాత మోడల్ లాగా రావడం జరిగింది అని ఈ బైక్ కోసం చాలామంది ఎదురు చూస్తున్నారని గ్లామర్ బైక్ చాలా అందంగా ఉందని ఆయన అన్నారు కావాల్సిన వారు శ్రీ సాయి వెంగమాంబ ఆటోమొబైల్స్ లో సంప్రదించవలసిందిగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్కే అబ్బాస్ అలీ శ్రీనివాసరావు కె క్కిరాల అబ్బుసు కొండపల్లి కృష్ణమూర్తి వలి పాషా పాత్రికేయ మిత్రులు యార్లగడ్డ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ల పంపిణీలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

### దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిన మహాత్ముడు సీఎం కేసీఆర్

### ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్

**ఇల్లందు, ఆగస్టు 25 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం 4387 మంది దివ్యాంగులకు పెన్షన్ పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే హరి ప్రియనాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలు ఇల్లందు పట్టణం కలిపి మొత్తం 4387 దివ్యాంగులకు ప్రొసిడింగ్స్ అందచేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు మండలం 826, టేకులపల్లి మండలం 631, కామేపల్లి మండలం 943, గార్ల మండలం 658, బయ్యారం మండలం 800 ఇల్లందు మున్సిపాలిటీ 529 సంబంధించి మొత్తం 4387 లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది నిరుపేదల కోసం ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు



చేస్తున్న దేశంలో తెలంగాణ రాష్ట్ర మాత్రమేనని స్పష్టం చేశారు, దివ్యాంగులకు పెన్షన్ తో పాటు అవసరమైన పరికరాలను సైతం ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందిస్తున్నాదన్నారు...

## రణరంగంగా మారిన వాగోడుగూడెం పోడు భూముల సమస్య

### కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ ఆదివాసీల మీద ఫారెస్ట్ సిబ్బంది దాష్టికం

**అశ్వారావుపేట టౌన్ , ఆగష్టు 25(మనం న్యూస్ ):** ఐటీడీఏ పీవో,కలెక్టర్, సంబంధిత అధికారులకు ప్రత్యేకంగా విన్నవించినా చట్ట ప్రకారంగా చర్యలకు స్థానిక గ్రామ సభ నుంచి నోటీసులు పంపిన వాటిని బేకాతర చేస్తున్నారని స్థానిక అటవి హక్కులు గుర్తింపు కమిటీ గ్రామస్తులు ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. కోర్టు ధిక్కరణ కేసులు నమోదు చేయాలని ఆదివాసీలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం వాగోడ్డుగూడెం గ్రామం లో ఆదివాసీలు సేద్యం చేస్తున్న పోడు భూములలో కంప విత్తనాలు పోస్తున్న ఫారెస్ట్ రేంజర్ అధికారులు మరియు సిబ్బంది. ఆదివాసీలు వేసిన పంటలను ధ్వంసం చేస్తూ పంట మీద కంప విత్తనాలు పోస్తున్నారని పోడుదారులు తెలి పారు. ఫారెస్ట్ రేంజర్ మరియు అధికారులను నిలదీస్తున్న క్రమంలో మహిళలు అని చూడకుండా స్థానిక రేంజర్ మరియు వారి సిబ్బంది పెద్ద ఎత్తున మహిళల మీద దాడి చేసి ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ దౌర్జన్యం చేశారని స్థానిక ఆదివాసి మహిళలు ఆరోపిస్తున్నారు అట్లాంటి అధికారుల మీద



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించిన చర్యలు శూన్యమని తెలిపారు. అదే విధంగా స్థానిక అధికారులకు చట్టపరంగా పనిచేయాలని కోర్టు సూచించిన వారు పనిచేయడం లేదని కావాలని హక్కు లేనటువంటి ఆంధ్రకు చెందిన అటువంటి ఆదివాసీలను తీసుకుని వచ్చి ఆదివాసీల మీదే పథకం ప్రకారంగా ఫారెస్ట్ అధికారులు దాడులు చేపిస్తున్నారని వాగొట్టుగూడెం ఆదివాసీలు అంటున్నారు.

## అమిత్ షా పర్యటనలో భాగంగా వారపు సంత నిలుపుదల: ఎస్ఐ



**బూర్గంపహాడ్ ఆగస్టు 25 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో నిర్వహించే వారపు సంత నిలిపివేయనున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా భద్రాచలం పర్యటన వున్నందున వివిఐపి ప్రోటోకాల్ లో భాగంగా ఆదివారం నాడు సారపాక గ్రామంలో నిర్వహించే వారపుసంత ఉన్నతాధికారుల ఆదేశానుసారం నిలిపివేయను న్నట్లు తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు పర్యటన ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వ్యాపారు లందరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

## కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం



**బూర్గంపహాడ్, ఆగస్టు 25 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల ప్రజలందరికీకొత్త ఓటర్ల నమోదు పాత ఓటర్ల సవరణ కార్యక్రమం ఆగస్టు 26, 27 తేదీలలో ఏర్పాటు చేయడం జరిగిందని బూర్గంపహాడ్ తహసిల్దార్ కే రాజారావు మండల ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## మన్నే చిన్న పుల్లయ్యకు నున్నా నివాళి

**నేలకొండపల్లి, ఆగష్టు 25(మనం న్యూస్):** నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు మన్నే చిన్నపుల్లయ్య(70) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు శుక్రవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లయ్య మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. పుల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా పార్టీ ఆఫీస్ అకౌంటెంట్ నెల్లూరి వీరబాబు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, సిపిఎం నాయకులు ఎటుకూరి రామారావు, రావెళ్ల అజయ్ కుమార్, నేలకొండపల్లి శాఖ కార్యదర్శులు కూచిపూడి శ్రీదేవి, కూరపాటి అప్పారావు, తెల్లమేకల శేషుబాబు, సామల మల్లికార్జునరావు, టౌన్ కమిటీ నాయకులు మన్నె లింగారావు (మన్నే చిన్న పుల్లయ్య పెద్ద కుమారుడు) తదితరులు పాల్గొన్నారు.

# బీసీల చైతన్య స్రవంతి బీపీ మండల్

### మండల్ కమిషన్ సిఫార్సుల కోసం ఉద్యమించాలి
### బీపీ మండల్ స్ఫూర్తితో ముందుకు పోవాలి
### బీపీ మండల్ జయంతి కార్యక్రమంలో అఖిల భారత యువ యాదవ్ మహా సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపు

**ఖమ్మం, ఆగస్టు 25(మనం బ్యూరో) :** బీసీల ఆశా జ్యోతి బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని, బీసీల అభివృద్ధికి ఆయన ఎన్నో సిఫార్సులు చేసి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అఖిల భారత యువ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అన్నారు. బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని, శుక్రవారం ఖమ్మంలోని సంఘ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడారు. సామాజికంగా, విద్యా పరంగా అన్ని విధాలా వెనుకబడిన బీసీల స్థితి గతులను మార్చేందుకు బీపీ మండల్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. బీపీ మండల్ సూచించిన సిపార్సులు ఎంతో ఉన్నతమైనవని అన్నారు. బీసీల అభ్యున్నతికి ఆయన ఎన్నో సిపార్సులు చేశారని అన్నారు. బీసీలు విద్యా, ఉద్యోగ , చట్ట సభల్లో , ఆర్థిక రంగంలో తమ న్యాయమైన వాటా పొందేందుకు పోరాటం చేయడమే మనం అయనకు అర్పించే సరైన నివాళి అన్నారు. బీపీ మండల్ జీవితం దేశ ప్రజల జీవితంపై ఓ సామాజిక సంతకం అన్నారు. ఆయన బీసీల చైతన్య స్రవంతి అన్నారు. సామాజిక న్యాయం, సహజ న్యాయం , చట్టబద్ద న్యాయం అసమానంగా ఉన్న నేపథ్యంలో బీసీలకు దామాషా ప్రకారం హక్కు దక్కాలని ఆయన పోరాడారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన చేసిన సిఫార్సులు ప్రకంపనలు సృష్టించిన సంగతిని గుర్తు చేశారు. బీసీలకు వ్యతిరేకంగా ఆనాడు పాలకులు చేసిన నిర్ణయాలను నిర్భయంగా వ్యతిరేకించి , జైలు జీవితం కూడా గడిపిన మహనీయుడన్నారు. బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక,



విద్యా,సంక్షేమం, సమగ్రామీభి వృద్ధికి నిరంతరం శ్రమించిన బీపీ మండల్ స్ఫూర్తితో ముందుకుపోవాలన్నారు. రాజ్యాధికారం, ఓటు విలువ,బీసీలకు అధికారం లేకపోవడం వల్ల కలిగే నష్టం లాంటి లక్ష్యాల కోసం ఉద్యమించాలన్నారు. బీసీల రాజ్యాధికారం సాధన కోసం మండల్ స్ఫూర్తితో పోరాడాలన్నారు.బీపీ మండల్ చేసిన సిపార్సులతోనే బీసీల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఆ దిశగా మేధావులు,చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరూ కృషి ఉద్యమించాలన్నారు. మండల్ కమిషన్ సిపార్సులను పూర్తిగా అమలు కోసం ప్రతి ఒక్కరూ పోరాట స్ఫూర్తితో మందుకు పోవాలని చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బండారు ప్రభాకర్, , రాజమండ్రి వంశీ , పసలపూడి రమేష్ గాంధీ, సిలివేరు బంగారి నరసింహారావు, కాంతారావు, నాగరాజు, కృష్ణ, దొనకొండ సురేష్, సుధాకర్, ప్రవీణ్,నజీర్, ఎట్టి బాబు, శ్రీహరి, సీతయ్యా, చరణ్, సాకేత్ గౌతమ్, కరుణాకర్, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### – వైద్యవిద్యలో పేరు ప్రఖ్యాతులు సాధించి జిల్లాకు పేరు తేవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 25 (మనం ప్రతినిధి) :** వైద్యవిద్యలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు సాదించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల వైద్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం వైద్య కళాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులో కల్సి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్య విద్యను ఎన్నుకున్నారని అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. విద్యార్థులు డిసెక్షన్ చేస్తున్న అనాటమి ల్యాబ్ పరిశీలించారు. కళాశాల పచ్చని చెట్లుతో ఆహ్లాదకరంగా ఉండాలని, ఖాళీగా స్థలంలో విరివిగా చెట్లు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. కళాశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ్ రావును అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మొత్తం 150 సీట్లున్నాయని, గత సంవత్సరం నుండి కళాశాల ప్రారంభమైందని, 149 మంది విద్యార్థులు చేరినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. వీరిలో బాలురు 62, బాలికలు 87 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం





మొదటి సంవత్సరంలో 107 మంది విద్యార్థులకు మొదటి విడతలో సీట్లు కేటాయింపు జరిగినట్లు చెప్పారు. అడ్మిషన్లు జరుగుతున్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అనంతరం వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని ఆర్ అండ్ బీ ఈఈ భీంలాను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని, నాణ్యత పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు, ఆర్ అండ్ బీ ఈఈ భీంలా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ అనిల్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోకాళ్ళ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి డిఈ మురళి, తహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# మణిపూర్ మారణకాండపై నేడు సిసిఏ సదస్సు

**ఖమ్మం, ఆగస్టు 25(మనం న్యూస్) :** మణిపూర్‌లో మారణకాండపై, ఉమ్మడి పౌర స్మృతిపై నేడు శనివారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ప్రత్యామ్నాయ పౌర సమూహం(సిసిఏ) ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సిసిఐ ప్రతినిధులు మువ్వా శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, ఐవి రమణారావు, రవిమారుత్ తెలిపారు. స్థానిక న్యూఇరా స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా మణిపూర్‌లో కుకీలు, నాగాలు, క్రిస్టియన్ మైనార్టీలపై సాగుతున్న మారణకాండపై ఆ రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా సిసిఐ పోరాడుతోందన్నారు. ప్రజల నుచైతన్య వంతులను చేసేందుకు, రాబోయే కాలంలో పోరాటాల్లో భాగస్వామ్యులను చేసేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు జరిగే సదస్సుకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి అనీ రాజా, ఆలిండియా డెమోక్రాటిక్ ఉమెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మరియం థావలె, సామాజిక వేత్త, అధ్యాపకురాలు కిమ్ కోవా హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అధ్యక్షత వహించే ఈ సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈసమావేశంలో స్పర్శ భాస్కర్, దేవిరెడ్డి విజయ్ తద ఇతరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల సభను విజయవంతం చేయండి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం, ఆ గస్టు 25(మనం న్యూస్) :** నేడు చేవెళ్ల లో నిర్వహించ నున్న ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు.ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గే పాల్గొనున్నారని తెలియజేశారు.ఈ డిక్లరేషన్ తో ఎస్సీ ఎస్టీ లకు రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించనున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.



# ఎమ్మెల్యే అభ్యర్థిగా మాకు అవకాశం ఇవ్వండి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ కు వినతి

**ఖమ్మం, ఆ గస్టు 25(మనం న్యూస్) :** ఎస్టీ రిజర్వడ్ అయిన వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎరుకుల అభ్యర్థి పాలకుర్తి నాగేశ్వరరావు కు సీటు కేటయించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ను ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని ఒక్కసారి కూడా ఎరుకల కులం వారికి అవకాశం ఇవ్వలేదని ఈసారైనా ఎరుకల కుల అభ్యర్థి కి అవకాశం ఇచ్చి పార్టీకి ప్రజలకు సేవ చేస్తున్న పాలకుర్తి నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నాగేశ్వరరావు 1994 నుండి నేటి వరకూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో రకాల బాధ్యతలను తన భుజాలపై వేసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో అంకిత భావంతో పనిచేస్తూ నిబద్ధత కలిగిన నాయకుడిగా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సోనియాగాంధీ, యువనేత రాహుల్ గాంధీ ఆలోచనలను అమలు పరుస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశం, రేణుక చౌదరి, మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల బలమైన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి విజయ తీరాలకు చేర్చే బాధ్యతలను భుజాలపై ఎత్తుకుని వర్గ రహిత రాజకీయాలను ప్రోత్సహిస్తూ నిరంతరం కృషి చేస్తానని తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు శ్రీరామ్ ప్రసాద్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మూకర ప్రసాద్, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టబాతి వెంకటరమణ, దుగ్గిరాల సామెలు, దుగ్గిరాల వెలియేసు, మొగల రమణ, అంగిడి ప్రకాశ్, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల మహేష్, వసంత పుల్లయ్య తదితరులు పాల్గన్నారు.

# ఓటర్ జాబితా పరిశీలనలో సమగ్ర అవగాహన ఉండాలి :కలెక్టర్

**మహబూబాబాద్, ఆగస్టు, 25(మనం న్యూస్):** ఓటర్ జాబితా పరిశీలనను పూర్తి అవగాహన తో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ల జాబితా పరిశీలన...అవగాహన కార్యక్రమాన్ని బి.ఎల్.ఓ.లతో ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వంద సంవత్సరాలు నిండిన వారు 80 మంది ఉన్నారని నివేదిక చెబుతున్నదని మరికొన్ని పోలింగ్ కేంద్రాలలో 18 సంవత్సరముల వాళ్ల ఓటర్ నమోదు శాతం తక్కువగా ఉండటం జరిగిందని అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి రెండు శాతం దివ్యాంగులు ఉండాలని అందుకో పెన్షన్ డేటా పరిశీలించాలని మృతుల వివరాలు తగిన ఆధారాలు లేక తొలగించకపోవడం వంటివి సరి చేసేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు.కొత్తగా వివాహాలు చేసుకుని వచ్చిన వారికి వెంటనే ఫామ్ సిక్స్ ఇవ్వరాదని గతంలో ఓటు హక్కు ఉన్నదా లేదా ఉంటే ఎక్కడ ఉన్నది అన్నది



పరిశీలించుకోవాలన్నారు ఎక్కడ ఓటు లేని పక్షంలోనే ఫారం 6 ద్వారా ఓటు హక్కు కల్పించాలన్నారు.ఈనెల 26 27 తేదీల లోను , సెప్టెంబర్ మాసంలో రెండు మూడు తేదీలలోనూ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలు ఏర్పాటు చేసినందున బి ఎల్ ఓ లు ఉదయం 10 గంటలకల్లా పోలింగ్ కేంద్రాలలో ఉండాలని కలెక్టర్ తెలియజేశారు.ఈ వర్క్ షాప్ లో అదనపు కలెక్టర్ డేవిడ్ డి ఆర్ డి ఓ సన్యాసయ్య ఆర్డీవోలు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు జిల్లా అధికారులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కుమ్మరి రామ్మూర్తి

**పెద్దవంగర, ఆగస్టు 25, (మనం న్యూస్):** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ యూత్ మాజీ అధ్యక్షులు మద్దెల స్వామి కుమార్ దివ్య ల ఏకైక పుత్రిక రితిష్క మొదటి పుట్టినరోజు వేడుకలలో నేషనల్ హ్యూమన్



రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి పాల్గొన్నారు, శుక్రవారం రోజున తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి మరియు యూత్ సభ్యులతో కలిసి వడ్డే కొత్త పెల్లిలో జరిగిన రితిష్క మొదటి బర్త్ డే వేడుకలలో పాల్గొని అక్షింతలు వేసి దీవించారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాక అనిల్ కుమార్, వెల్మ బీరన్న, సింగిటపు రమేష్, కుమ్మరి లక్ష్మణ్, రాకేష్, మేకల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ సెంటర్లకు కమిషన్ చార్జీలు పెంచాలి

## మీసేవ జేఏసీ రాష్ట్ర నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి

**తొర్రూరు, ఆగస్టు25 (మనం న్యూస్):**గత పది సంవత్సరాల క్రితం నుండి మీసేవ సెంటర్లకు కమిషన్లు పెంచక మీసేవ సెంటర్ నిర్వాహకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మీసేవ సెంటర్లకు కమిషన్ చార్జీలు పెంచి ఆర్థిక ఇబ్బందుల నుండి మీసేవ సెంటర్ నిర్వాహకులను ఆదుకోవాలని మీసేవ జేఏసీ రాష్ట్ర నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మీసేవ సెంటర్ నిర్వాహకులు స్థానిక తహసిల్దార్ వినోద్ కుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం నుండి మీసేవ సెంటర్లకు కమిషన్ చార్జీలు పెంచక పోవడంతో వచ్చే కమిషన్ లతో మీ సేవ సెంటర్ కిరాయికి కూడా సరిపోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్లు పెంచకుండానే మీసేవ సెంటర్ నిర్వాహకులపై అధిక భారం ప్రభుత్వ మోపుతుందని అన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ లు విద్యుత్ బిల్లులు ఉచితంగా చెల్లించాలని మీసేవ నిర్వాహకులకు నిబంధనలు తీసుకురావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు మీసేవ నిర్వాహకులు పూట గడవని పరిస్థితుల్లో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. గతంలో మీసేవ సెంటర్లకు ఉన్న పలు రకాల సేవలను ప్రభుత్వం



నిలిపివేసిందని... పహాని నకల్, ఆర్ ఓ ఆర్, వన్ బి పహాని లను మీసేవ సెంటర్లకు పునరుద్ధరించి నిర్వాహకులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల మీసేవ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ వినోద్ కువార్ మాట్లాడుతూ మీ సమస్యలు జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీసేవ జేఏసీ నాయకులు మూల చంద్రశేఖర్, మాచర్ల అరవింద్, ప్రవీణ్ రెడ్డి, పరమేష్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ను మెరుగుపరచి ప్రయాణికులకు సేవలందించండి

## –బీజేవైఎం అధ్యక్షులు ఎడ్ల రాజశేఖర్

**గార్ల, ఆగస్టు 25(మనం న్యూస్):** మండల కేంద్రంలోని బస్టాండ్ మరుగున పడిందని దానికి మెరుగులు దిద్ది బస్సు వేళలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని భారతీయ జనతా పార్టీ



యువమోర్చా గార్ల మండల అధ్యక్షులు ఎడ్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. గతంలో బస్సు సేవలు మండలానికి అద్భుతంగా ఉండేవని జిల్లా ఏర్పడి ఏళ్ళు గడుస్తుంటే జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోగా బస్టాండ్ కూడా మరుగున పడి ప్రయివేట్ పనులకు ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇటీవల డిపో మేనేజర్ కు గార్ల ప్రజల సూచనల ప్రకారం ఖమ్మం నుండే కాకుండా జిల్లా కేంద్రం నుండి కూడా బస్సులు ఏర్పాటు చేయడం అభినందనియమైనా ఆ బస్సులు నిలిపేందుకు బస్సు సమయాలు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయలేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. కరోనా సమయం నుండి రైలు సౌకర్యం తగ్గిపోయి ఉద్యోగులు, విద్యార్థులు, కూలీలు అటు ఖమ్మం ఇటు మహబూబాబాద్ వెళ్లాలంటే నానా ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు. బస్సు సౌకర్యం కలిగినప్పటికి ఆ బస్సు ఎప్పుడొస్తుందో, ఎక్కడ అగుతుందో తెలియక చాలామంది ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారని వారికి ప్రయాణ సౌకర్యం అందించేలా బస్టాండ్ను పునర్ప్రారంభించి బస్సు సేవలు అందించాలని బస్సుల సమయాలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

# అమిత్ షా బహిరంగ సభ ను జయప్రదం చేయాలి

**తొర్రూర్, ఆగస్టు 25 (మనం న్యూస్):** ఈ నెల 27వ తేదీన ఖమ్మం లో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు గోస–బీజేపీ భరోసా బహిరంగసభ లో భారత హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటున్నారు అని, బీజేపీ శ్రేణులు, అభిమానులు, రైతులు,



యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ పిలుపునిచ్చారు. ఈ రోజు తొర్రూర్ లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ పై ప్రత్యేక ద్రుష్టి సారించింది అని తెలిపారు.కేసిఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే భారీ బహిరంగసభ లు ఏర్పాటు చేస్తూ ప్రజలను ఆకర్షించడానికి వినూత్న రీతిలో బీజేపీ పనిచేస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వివిధ రాష్ట్రాల నుంచి ఎమ్మెల్యే లు క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం క్రింద పది రోజుల పాటు విస్తృత పర్యటన చేసి పార్టీ పటిష్టత కోసం క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈ నెల 27న ఖమ్మం బహిరంగసభ కు తొర్రూరు నుండి అధిక సంఖ్యలో జనం సమీకరణ చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, అర్బన్ కార్యదర్శులు జలగం రవి,వినయ్ శర్మ,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, సోషల్ మీడియా కో కన్వీనర్ కుమ్మరి కుంట్ల శివ, మండల నాయకుడు పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి ఆలయంలో ఎస్పి పూజలు

**కురవి, ఆగస్టు 25 (మనం న్యూస్) :** కురవిలోని శ్రీవీరభద్రస్వామివారి ఆలయంలో శ్రావణశుక్రవారం సందర్భంగాఎస్పీ శరత్ చంద్రపవార్ కుటుంబసమేతంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొరివి ఎస్ఐ బి గోపి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ కళాశాలలో ప్రవేశాలు

**మరిపెడ, ఆగస్టు 25(మనం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నరసింహుల పేట, మరిపెడ లోని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలోని రెండు ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం సునీత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి 2022– 23 సంవత్సరంలో పాసైన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 28వ తేదీన కళాశాలలో ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

# మురళీకృష్ణ మందిర త్రయోదశ వార్షికోత్సవ వేడుకల కరపత్రం ఆవిష్కరణ

**తొర్రూర్ ఆగస్టు 25 (మనం న్యూస్):** తొర్రురు డివిజన్ కేంద్రంలో ఉన్న మురళీకృష్ణ మందిర త్రయోదశ వార్షికోత్సవ వేడుకల కరపత్రంను కృష్ణ మందిరంలో శుక్రవారం మాతృ మండలి అధ్యక్షురాలు మాశెట్టి జమున, నూనె స్వరూపారాణి జ్యూచ ఆధ్వర్యంలో ఆవిష్కరణ



చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సుందర చైతన్యనందుల వజ్రత్సవం, సుందర సత్సంగ్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని కృష్ణ మందిరంలో సెప్టెంబర్ 1తేదీ శుక్రవారం నుండి 3వ తేదీ ఆదివారం వరకు ఘనంగా మురళీకృష్ణ మందిర త్రయోదశ వార్షికోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉష పాల్గొంటు న్నారని మూడు రోజులుగా ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనాలన్నారు.ఈ మూడు రోజులలో జరిగే కార్యక్ర మాల మున్సిపల్ కమిషనర్ సరస్వతి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి తీసుకో వాల్సిన జాగ్రత్తలను తెలిపారు 1వ రోజున సహస్ర సువాసిను ల కుంకుమార్చన పూజ 2వ తేదీ శనివారం విష్ణు సహస్రనా మ కలశాభ ఆదివారం రోజున చండీ హోమంనిర్వహిస్తున్నట్లు. నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు మాశెట్టి జమున నూనె స్వరూపారాణి, శెట్టి నిత్య సుచరిత భూసాని వెంకటలక్ష్మి, బొల్లు శోభ, బండి రమ సుచరిత పాల్గొన్నారు

## చిరు వ్యాపారులకు ఝాన్సీ రెడ్డి కృషితో గొడుగుల పంపిణీ



**తొర్రూరు, ఆగస్టు 25 (మనం న్యూస్)**:పట్టణంలో రోడ్డు పై ఉన్న చిరు వ్యాపారులకు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ , కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, నాయకులు బిక్షం గౌడ్,వరప్రసాద్, తునం శ్రావణ్ కుమార్,రాయి పెల్లి రాజు, బోలగాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గార్లకు రానున్న ఎమ్మెల్యే హరిప్రియా



**గార్ల, ఆగస్టు 25 (మనం న్యూస్)**: నేడు గార్ల పట్టణంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయ ప్రాంగణంలో కళ్యాణలక్ష్మి షాదిముబారక్ సిఎంఆర్ బిసి బంధు చెక్కుల పంపణీ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ముఖ్యాతిథిగా రానున్నట్లు ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ శుక్రవారం తెలిపారు. స్థానిక ఎంపిపి చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగార్ల మండలంలోని ప్రజాప్రతినిధులు జడ్పిటిసి ఎంపిటీసి లు కో ఆప్షన్ సభ్యులు,పిఏసిఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ సొసైటీ డైరెక్టర్లు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## చంద్రయాన్-3 విజయం గర్వకారణం



**తొర్రూరు ఆగస్టు 25 (మనం న్యూస్)**:చంద్రయాన్ -3 విజయవంతం కావడం యావత్ భారత్కు గర్వించదగ్గ విషయమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు. చంద్రయాన్ -3ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో సంబరాలు నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో విమల కేక్ కట్ చేసి శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు.విమల మాట్లాడుతూ చంద్రుని దక్షిణ ధ్రువంపై రాకెట్ను విజయవంతంగా ప్రయోగించిన ఘనత భారతదేశానికి దక్కిందన్నారు. భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించిందనడానికి ఈప్రయోగం ఒక నిదర్శనమన్నారు. ఇస్రో శాస్త్ర వేత్తల విజయం భారతీయులందరి విజయమని అభివర్ణించారు.విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ అవడం యావత్ భారతం గర్వించే క్షణమని అన్నారు. చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండ్ అయిన తొలి దేశంగా భారత్ నిలిచిందని కొనియాడారు.ఎవరూ చూడని.. అడుగు మోపని చంద్రుడి భూభాగంలో భారత్ తొలి అడుగు వేసి సరికొత్త చరిత్ర సృష్టించిందని, చంద్రయాన్-3 ప్రయోగంతో చంద్రుడి దక్షిణ ధ్రువంలో అడుగు మోపిన తొలి దేశంగా ఘనత సాధించిందన్నారు.కార్యక్రమంలో వార్డెన్ వాణి, కస్తూర్బా ఉపాధ్యాయురాలు మణెమ్మ, ఏఎన్ఎం షాహినా, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మండల సదస్సు విజయవంతం చేయండి



**తొర్రూర్ , ఆగస్టు 25 (మనం న్యూస్)**: తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆదివారం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లో తెలంగాణ రాష్ట్ర అంబెడ్కర్ యువజన సంఘం తొర్రూరు మండల సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తొర్రూరు మండల అధ్యక్షులు రాయిశెట్టి యాకేందర్ తెలిపారు. సదస్సులో అంబేద్కర్ ఆలోచన విధానం, సంఘాల బలోపేతం, హక్కుల సాధన, సంక్షేమ పథకాల లబ్ది వంటి అంశాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో అంబెడ్కర్ యువజన సంఘాల నాయకులు, అంబెడ్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఓటుహక్కుతో ప్రభుత్వానికి యువత బుద్ధి చెప్పాలి...

### -యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల సురేష్ యాదవ్



**దంతాలపల్లి, ఆగస్టు 25 (మనం న్యూస్)**: జరగబోయే ఎన్నికల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని, ముఖ్యంగా 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకు ధరకాస్తూ చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ దంతాలపల్లి రూరల్ అధ్యక్షుడు ఆవుల సురేష్ అన్నారు. యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాబోయే ఎన్నికల్లో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ రామచంద్రనాయక్ వస్తుందని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు తొమ్మిది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతూ బూతు స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని ఆయన నిర్మించడం జరిగిందని అన్నారు,అనుక్షణం ప్రజల్లో ఉంటూ పార్టీ కోసం కష్టపడే నాయకుడు కాబట్టే తప్పకుండా డోర్నకల్ అసంబ్లీ టికెట్ ఆయనకే వస్తుందిని ఆశాభావం వ్యక్తం చేశారు.బి ఆర్ యస్ ప్రభుత్వం యువకులకు,నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కళ్ళబొల్లి మాటలో చెప్పి ఇవ్వకుండా యువతను మోసం చేయడం జరిగిందని వాపోయారు,ఈ పాలనలో భారీగా నష్టపోయిన యువత ఓటుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలనిఅన్నారు ఈకార్యక్రమంలో పాల్గొన్న దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దడిగల రాజేష్ రెడ్డి,కుర్యావుల ప్రసన్నకుమార్,గంధసిరి రాకేష్ ,దడిగల శ్యాంసుందర్ రెడ్డి,సందు శేఖర్ యాదవ్,కొత్తపెల్లి గణేష్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా పారదర్శకంగా నిర్వహించాలి

### తహసిల్దార్ వినోద్ కుమార్

**తొర్రూర్ ఆగస్టు 25 (మనం న్యూస్)**: ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసి సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించడానికి బిఎల్ఓ లు పనిచేయాలని తహసిల్దార్ వినోద్ కుమార్ అన్నారు. ఈనెల26 27 తేదీలలో ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపైనింగ్ డే ఉన్న సందర్భంగా తొర్రూరు మండలంలోని 74 పోలీస్ స్టేషన్లకు సంబంధించి నా బిఎల్ఓ లకు ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అందరు బిఎల్వోలు ఈ రెండు రోజులు పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉంది నూతన ఓటర్ల దరఖాస్తులు స్వీకరించడం మరియు మరణించిన ఓటర్ల తొలగింపు కార్యక్రమం మరియు చేర్పులు మార్పులు కార్యక్రమాలు త్వరగా తన చేపట్టాలని 01,10,2023 తేదీని ప్రామాణికంగా చేసుకొని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరి నుంచి నూతన ఓటుకు దరఖాస్తుల స్వీకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రామారావు, ఎలక్షన్ మొబిలైజర్ రాయిపల్లి యాకయ్య,ఆర్ఐ ప్రవీణ్ రెడ్డి, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై ప్రత్యేక డ్రైవ్

### – మరిపెడ తహసీల్దార్ సైదులు

**మరిపెడ, ఆగస్టు 25(మనం న్యూస్)**: ఈ నెల 26 ,27 తేదీల్లో ఓటరు నమోదుపై స్పెషల్ క్యాంపెనింగ్ నిర్వహిస్తున్నామని, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహసీల్దార్ సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నేడు రేపు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా బూతుల్లో బీఎల్ఓ లు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్న ఓటరు నమోదు తొలగింపులు, సవరణలు నిమిత్తం మీ గ్రామాలలో గల బూతు లెవెల్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. బిఎల్ఓ లు ఓటర్ జాబితాలోని తప్పు, ఒప్పులను సరి చేసుకోవాలని అన్నారు. ఓటర్ల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా బిఎల్వోలు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. 18 సంవత్సరములు నిండిన యువతి, యువకులు కొత్త ఓటు కోసం నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో డీటీ రాజు పాల్గొన్నారు.

## అమిత్ షా పర్యటన విజయవంతం చేయాలి

### – బీజేపీ రాష్ట్ర నాయకుడు గాదె రాంబాబు

**మరిపెడ, ఆగస్టు 25(మనం న్యూస్)**: ఈనెల 27వ తేదీన ఖమ్మంలో జరిగే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గాదె రాంబాబు బీజేపీ శ్రేణులు, అభిమానులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అభిమానులు మేధావులు అందరూ వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఎంఏ రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించిన తప్పెట్ల మౌనిక





**మహబూబాబాద్, ఆగస్టు 25 (మనం న్యూస్) :** తెలంగాణ స్టేట్ కామన్ సి పి గెట్ 2023 ఫలితాలలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన తప్పెట్ల మౌనిక ఎంఏ తెలుగు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా సామాజిక అధ్యయన వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణం హనుమంతుని గడ్డ కు చెందిన సీనియర్ జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు తప్పట్ల రవి సులోచన దంపతుల కుమార్తె మౌనికను రవి నివాసంలో దుశ్శాలువతో ఘనంగా సన్మానించి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని మౌనికకు బహుకరించారు. సందర్భంగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత పార్నంది రామయ్య జిల్లా అధ్యక్షులు అల్వాల యాదగిరి మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆలోచనలను పుచ్చుకొని భవిష్యత్తు తరాలకి మార్గదర్శకంగా నిలవాలని కోరారు. భారతదేశంలోని అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని భారతదేశానికి ప్రపంచంలోకెల్లా గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ చింతకుంట్ల వెంకటేశ్వర్లు రిటైర్డ్ రైల్వే ఉద్యోగి దాసరి గోపాల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.